అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
శనివారం 1, ఫిబ్రవరి 2025 | సంపుటి :02 | సంచిక :305 | పేజీలు :06

## రాజ్యాధికారమే లక్ష్యం..

- బలమైన బీసీ గొంతులకు మద్దతివ్వండి
- దుర్మార్గ చట్టాలను అడ్డుకోవాలి
- సైకిల్ విరామ సభలో బీసీ నేతలు

04



- అన్యాయం చేస్తే కొండా మురళికి బీఆర్ఎస్ గతే..
- లక్ష సంతకాల సేకరణకు అనూహ్య స్పందన
- త్వరలోనే సీఎం, మంత్రులు, కలెక్టర్‌ను కలుస్తాం..
- కార్మికులకు చెందిన స్థలంలో ఎట్టి పరిస్థితుల్లోనూ కమర్షియల్ కాంప్లెక్స్ కట్టనీయం
- బీజేపీ నేత, వరంగల్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు
- 'అక్షరదర్బార్' ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు


# ఆ పాపమంతా నరేందర్‌దే..

- పర్మిషన్ కు అభ్యంతరం చెబితే మేయర్ ను తిట్టించిండు
- అమాయక కార్మికుల పొట్ట కొట్టిండు

**ఆజంజాహి మిల్లు కార్మిక భవనం కబ్జాకు మూల కారకుడు ఆయనే..**

02

- అధికారాన్ని ఉపయోగించి అడ్డగోలుగా వ్యవహరించిండు
- వస్త్రవ్యాపారిని ముందు నిలిపి దందా నడిపిండు
- అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించిండు. భవన నిర్మాణానికి పర్మిషనూ ఇప్పించిండు



వరంగల్ ఆజంజాహి మిల్లు కార్మిక భవనం కబ్జాకు మూల కారకుడు వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. నగరం నడిబొడ్డున అత్యంత విలువైన స్థలంపై కన్నేసిన ఆయన పథకం ప్రకారం అధికారాన్ని ఉపయోగించి, తప్పుడు పత్రాలు సృష్టించి, నకిలీ వారసుడిని తీసుకొచ్చి అడ్డగోలుగా వ్యవహరించిండు. వస్త్రవ్యాపారిని ముందు నిలిపి తెరవెనుక దందా నడిపిండు. పైసాపైసా కూడబెట్టి భవనం కట్టుకున్న కార్మికుల పొట్ట కొట్టిండు. అందుకే అడ్రస్ లేకుండా పోయిండు. అధికారం పోవడంతో దొంగే.. దొంగా దొంగా.. అన్నట్లు మొసలి కన్నీరు కార్చుతుండు. అధికార పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు కూడా కార్మికులకు అన్యాయం చేయాలని ప్రయత్నిస్తే నరేందర్‌కు పట్టిన గతే పడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ కార్మికులకు చెందిన స్థలంలో కమర్షియల్ కాంప్లెక్స్ కట్టనీయం. బాధితులకు అండగా నిలబడుతాం.. అని బీజేపీ రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. ఆజంజాహి మిల్లు కార్మిక భవనం స్థలం కార్మికులకే చెందాలన్న డిమాండ్‌తో బీజేపీ చేపట్టిన లక్ష సంతకాల సేకరణ చురుగ్గా కొనసాగుతోంది. ఈనేపథ్యంలో ఎర్రబెల్లి ప్రదీప్‌రావుతో 'అక్షరదర్బార్' ఇంటర్వ్యూ నిర్వహించింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన మాటల్లోనే.. - అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి



# రేవంత్‌కు బిగ్ షాక్ !

- ఎమ్మెల్యేలు దొంతి, నాయిని, మురళీనాయక్ ఝలక్ !
- ఉమ్మడి జిల్లాలో ముగ్గురు ప్రజాప్రతినిధుల తిరుగుబావుటా !
- హైదరాబాద్‌లో మరికొందరితో కలిసి సీక్రెట్ మీటింగ్ !
- ముఖ్యమంత్రి వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తి
- త్వరలో ఢిల్లీ వెళ్తారంటూ జోరుగా ప్రచారం
- కాంగ్రెస్‌లో కాకరేపుతున్న తాజా పరిణామాలు
- ఎమ్మెల్సీ, స్థానిక ఎన్నికల ముంగిట హస్తంపార్టీలో అలజడి

05

సీఎం రేవంత్‌రెడ్డికి ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. ముఖ్యమంత్రికి షాక్ ఇస్తూ 10 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నిన్న రాత్రి హైదరాబాద్‌లోని ఓ ప్రదేశంలో రహస్యంగా సమావేశం అవడం పార్టీలో కలకలం రేపుతోంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబావుటా ఎగురవేసేందుకే భేటీ అయినట్లు ప్రచారం జరుగుతోంది. వీరంతా సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. రేవంత్ వ్యవహార శైలి నచ్చక ఎమ్మెల్యేలు ఏకమైనట్లు సమాచారం. అంతేగాక త్వరలోనే ఈ పది మంది ముఖ్యమంత్రిపై ఫిర్యాదు చేసేందుకు ఢిల్లీ వెళ్లనున్నారనే వార్తతో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కసారి ఉలిక్కిపడింది. అయితే ఎమ్మెల్యేల రహస్య భేటీకి ఉమ్మడి జిల్లా నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలు హాజరవడం హస్తంపార్టీలో అలజడి రేపింది. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఉన్నట్లు సమాచారం. జిల్లాకు చెందిన ఈ ముగ్గురు ఎమ్మెల్యేల ఫొటోలు ఇవాళ ఉదయ నుంచి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండటం గమనార్హం. మరి కొద్ది రోజుల్లోనే స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనుండగా హస్తంపార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఎటు దారితీస్తాయో అన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరందుకుంది. - అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

## అడిగిందేంటి ఇచ్చిందేంది ?

- కేంద్ర బడ్జెట్‌పై సీఎం రేవంత్ ఆగ్రహం
- మంత్రులు, ఆర్థికశాఖ అధికారులతో సమావేశం

06





## క్వారీల్లో అసలేం జరుగుతుంది..!

- ఇసుక రీచుల్లో మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ,టీజీఎండీసీ ఎండీ,కలెక్టర్ తనిఖీ.
- మూడు రోజులుగా తనిఖీల్లో నిమగ్నమైన అధికారులు
- తనిఖీల వివరాలను గోప్యంగా ఉంచుతున్న వైనం
- నూతన ఇసుక పాలసీకి శ్రీకారం..?

05

పంచాయతీ ఎన్నికలను

## పారదర్శకంగా నిర్వహించాలి

- జిల్లాలో 317 జీపీలు, 11 మండలాలు, 2754 వార్డులు..
- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ఎన్నికల నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం

06



# ఎనిమిది మంది మావోయిస్టులు మృతి

- ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్  కౌంటర్
- బీజాపూర్ జిల్లా అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు
- మృతుల్లో కీలక నేతలు ?



అక్షరదర్బార్, ఛత్తీస్‌గఢ్ : ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లా గంగులూర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకు ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. మృతుల్లో కీలక నేతలు ఉన్నట్లు, మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టుల గురించి పక్కా సమాచారం అందుకున్న భద్రతా బలగాలు గంగులూర్ అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. ఉదయం 8.30 గంటల ప్రాంతంలో పోలీసులు, నక్సల్స్‌కు మధ్య ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది. ప్రస్తుతం ఇంకా మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య కాల్పులు జరుగుతున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉన్నది. ఇటీవల కాలంలో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి చలపతితో పాటు 16 మంది వరకు మావోలు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరో ఎనిమిది ప్రాణాలు కోల్పోయారు.



## 7న వెయ్యి గొంతుకలు..
# లక్ష డప్పులు

- మాదిగ బిడ్డలు భారీగా తరలిరావాలి
- ఎమ్మార్పీఎస్ నేత మాట్ల వెంకటస్వామి

అక్షర దర్బార్ భీమదేవరపల్లి : ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో తలపెట్టిన వెయ్యి గొంతుకలు, లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొలుగురి రాజు పిలుపునిచ్చారు. శనివారం న  మండలం లోని ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంలో ఎమ్మార్పీఎస్ మాట్లా వెంకటస్వామి ఆధ్వర్యంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. ప్రతీ గ్రామం నుంచి ఎమ్మార్పీఎస్ సోదరులు, మాదిగ బిడ్డలందరూ డప్పు చేత పట్టుకుని కార్యక్రమానికి  భారీగా తర లిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల కొమరయ్య బిక్షపతి సుధాకర్ ఆశీర్వాదం సురేష్ సుమన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# 161 మంది చిన్నారులకు విముక్తి

- పిల్లలను పనిలో పెట్టుకుంటే రెండేళ్ల జైలు
- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా
- వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆపరేషన్ స్మైల్




అక్షరదర్బార్, హన్మకొండ: ఆపరేషన్ స్మైల్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పనులు చేస్తున్న 161 చిన్నారులకు విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. గత జనవరి నుండి నెలాఖరు వరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పోలీసులు బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్, కార్మిక శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ నిర్వహించారన్నారు. కార్యక్రమంలో భాగంగా హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో బాల కార్మికులు, బడి మానేసిన 161 మంది బాల బాలికలను గుర్తించి వారిని బాలల సంరక్షణ గృహానికి తరలించారన్నారు. ఇందులో 137 మంది బాలలు, 24 మంది బాలికలు వున్నారన్నారు. బాలల సంరక్షణ గృహానికి తరలించిన వారిలో తెలంగాణకు చెందిన 92, ఇతర రాష్ట్రాల వారు 69 మంది ఉన్నట్లుగా గుర్తించామన్నారు. ఈ తనిఖీల్లో చిన్నారులతో పనులు చేయించుకుంటున్న ఏడుగురు యజమానులపై కేసు నమోదు చేశామన్నారు. చిన్నారులతో వెట్టిచాకిరీ చేయించుకునే యాజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిన్నారులను పనిలో పెట్టుకుంటే రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 50 వేల జరిమానా విధిస్తామని సీపీ హెచ్చరించారు.

## రిజిస్ట్రార్ ని కలిసిన
# అధ్యాపకులు

అక్షరదర్బార్, హనుమకొండ: కాకతీయ యూనివర్సిటీ నూతన రిజిస్ట్రార్ గా పదవి భాధ్యతలు చేపట్టిన ఆచార్య రాంచంద్రంను శనివారం కేయూ పార్ట్ టైం అధ్యాపకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు సోల్తి కిరణ్ గౌడ్, జనరల్ సెక్రటరీ డా.నాగేశ్వర్ రావు, సుమంత్, మోహన్ శ్రీకాంత్ యాదవ్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, శ్యాసుందర చారి, రవీందర్, రజినీకాంత్, డాక్టర్ జి. మాణిక్యరావు, డాక్టర్ పి. శ్రీనివాస్, డాక్టర్ వై .ప్రభాకర్, సోమలింగం, లక్ష్మణ్, సీనియర్ పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు.



రిజిస్ట్రార్ రామచంద్రంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులు

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు
# తీవ్ర అన్యాయం

- బీహార్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే కేంద్ర బడ్జెట్
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



అక్షర దర్బార్, భూపాలపల్లి : పార్లమెంట్ లో శనివారము ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, బీజేపీ బీహార్ లో ఎన్నికల కోసమే బడ్జెట్ కేటాయింపులు చేసిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ధ్వజమెత్తారు శనివారము సాయంత్రం  స్థానిక  క్యాంప్ కార్యాలయం నుండి వీడియోను మీడియా కు విడుదల చేశారు. తెలుగు మహిళ అయిన నిర్మలా సీతరామన్ కేంద్రంలో వరుసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టిందని, తెలుగు వారి కోడలు అయి ఉండి కూడా నిర్మలమ్మ తెలంగాణపై ప్రేమ చూపలేదని అన్నారు. తెలంగాణకు ఎన్నికల సమయంలో ప్రధాని, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.ముఖ్యంగా రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, పాలమూరు రంగా రెడ్డి నీటి పారుదల ప్రాజెక్టుకు జాతీయ హోదా, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ,కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం లాంటి అనేక ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఉన్నదని బీజేపీ వివక్ష చూపడం సరికాదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు.




సైకిల్ విరామ సభలో మాట్లాడుతున్న బీసీ నేతలు

# రాజ్యాధికారమే లక్ష్యం..

- బలమైన బీసీ గొంతులకు మద్దతివ్వండి
- దుర్మార్గ చట్టాలను అడ్డుకోవాలి
- సైకిల్ విరామ సభలో బీసీ నేతలు

అక్షరదర్బార్, హన్మకొండ: బీసీల విముక్తి కోసం త్యాగాలు చేసే బలమైన గొంతులకు బహుజన సమాజం అండగా నిలవాలని, సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా దక్కాలంటే రాజ్యాధికారంతోనే సాధ్యమని బీసీ రైటర్స్ వింగ్ చైర్మన్ చింతం ప్రవీణ్ కుమార్, ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనతోపాటు కామారెడ్డి డిక్లరేషన్ అమలు డిమాండ్ చేస్తూ గత 14 రోజులుగా కొనసాగుతున్న బీసీ ఆజాది సైకిల్ యాత్ర విరామ సభకు హాజరై మాట్లాడారు. జనవరి 19న జనగామ జిల్లా ఖిలాషాపూర్‌లో ప్రారంభమైన సైకిల్ యాత్ర శనివారం ఖిలా వరంగల్ కోటలో ముగిసింది. బీసీ ఉద్యమకారులు బత్తుల సిద్దేశ్వర్లు, చాపర్తి కుమార్ మాట్లాడుతూ.. చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ల కోసం గత పార్లమెంటు ఎన్నికల ముందు 400 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ఖిలాశాపూర్‌లో విరామం ప్రకటించామన్నారు. అక్కడ నుండి ప్రారంభమైన సైకిల్ యాత్ర చారిత్రక ఖిలా వరంగల్ కోటలో విరామం ప్రకటించామని అన్నారు.

అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక



# 129 క్వార్టర్లకు తాళాలు వేసి పరార్

- ప్రైవేటు వ్యక్తులకు అద్దెకు ఇచ్చిన క్వార్టర్లకు విద్యుత్తు నీటి సరఫరా నిలిపి వేస్తూ అధికారుల ఆదేశాలు జారీ
- 199 క్వార్టర్లను అద్దెకు ఇచ్చినట్లు తనిఖీల్లో వెల్లడి
- ఇప్పటి వరకు 714 క్వార్టర్ల తనిఖీ పూర్తి
- కార్మిక సంఘాల నేతల వద్దకు పరుగులు తీస్తున్న అద్దెకిచ్చిన సింగరేణి ఉద్యోగులు
- సింగరేణి జిఎం ఆఫీస్ ముందు అద్దెకిచ్చిన ఉద్యోగుల గుంపుల సందోహము
- బృందాల తనిఖీ తీరుపై ఏరియా ఉన్నతాధికారుల నిశిత పరిశీలన
- ఈ వ్యవహారంపై దృష్టి సారించిన విజిలెన్స్ విభాగం
- కొందరు నాయకుల పైరవీపై కూడా ఫోకస్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి సింగరేణి ఏరియాలో సంస్థ సింగరేణి ఉద్యోగులకు కేటాయించిన క్వార్టర్స్ ను ఎవరెవరు అద్దెకి ఇచ్చారనే విషయమై రెండు తనిఖీ బృందాలు ముమ్మర తనిఖీలు చేస్తున్నాయి. తనిఖీ చేస్తున్న విషయాన్ని ముందే పసిగట్టిన అద్దెకు ఉంటున్న వారు ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 129 క్వార్టర్లకు తాళాలు వేసి పరారైనట్లు సింగరేణి బృందాల తనిఖీల్లో వెల్లడయింది. 199 మంది సింగరేణి ఉద్యోగులు సంస్థ తమకు కేటాయించిన క్వార్టర్లను అద్దెకిచ్చినట్లు తనిఖీ బృందాలు పూర్తి వివరాలు సేకరించాయి. ఈ విషయమై కొద్దిరోజుల క్రితం అక్షర దర్బార్ లో వరుస కథనాలు రావడంతో భూపాలపల్లి సింగరేణి ఏరియా ఉన్నతాధికారులు స్పందించి ప్రత్యేక బృందాలను నియమించి గత కొద్దిరోజులుగా తనిఖీలు చేయిస్తు న్నారు. శనివారం నాటికి భూపాలపల్లి ఏరియాలో తనిఖీ బృందాలు 714 క్వార్టర్లను తనిఖీ పూర్తి చేశాయి. ఇందులో 386 క్వార్టర్లలో మాత్రమే సంస్థ కేటాయించిన వారే ఉంటున్నారు. తమకు కేటాయిం చిన మిగతా 199 క్వార్టర్లను సింగరేణి ఉద్యోగులు ఇత రులకు అద్దెకు ఇచ్చినట్లు తనిఖీ బృందాలు పూర్తిస్థాయి వివరాలు సేకరించాయి. ఇందులో తమకు కేటాయిం చిన వాటిని ప్రైవేటు వారికి ఇచ్చిన క్వార్టర్లకు విద్యుత్ , నీటి సరఫరా నిలిపివేయాలని సంబంధిత సింగరేణి విభాగాల అధికారులకు భూపాలపల్లి ఏరియా ఉన్నతా ధికారులు ఆదేశాలు జారీ చేశారు.

### కార్మిక సంఘాల నేతల వద్దకు పరుగులు

సింగరేణి క్వార్టర్స్ ను అద్దెకిచ్చిన సింగరేణి ఉద్యోగులతో పాటు, అందులో అద్దె ఉంటున్న వారు సైతం ఈ తప్పిదం నుండి బయట పడడానికి గెలిచిన కార్మిక సంఘాలకు చెందిన కొందరు నేతల వద్దకు పరుగులు తీస్తున్నట్లు సమాచారం శనివారం సాయంత్రము జిఎం కార్యాలయం ముందు అద్దెకిచ్చిన సింగరేణి ఉద్యోగులు అదేవిధంగా అద్దెకు ఉంటున్న వారు గుంపులు గుంపులుగా ఉన్నారు.

### ఏరియా ఉన్నతాధికారుల నిశిత పరిశీలన

సింగరేణి సంస్థ ఉన్నతాధికారులు నియమించిన బృందాల తనిఖీల్లో సింగరేణి ఉద్యోగులకు కేటాయించిన క్వార్టర్లను అద్దెకిచ్చిన సంఖ్య రోజురోజుకు పెద్ద ఎత్తున పెరుగుతుండడంతో ఏరియా ఉన్నతాధికారులు సైతం ఈ వ్యవహారాన్ని సీరియస్ గానే తీసుకొని ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్నట్లు సమాచారం.

### విజిలెన్స్ విభాగం ప్రత్యేక ఫోకస్

భూపాల్ పల్లి ఏరియాలో సంస్థ నిబంధనలకు విరుద్ధంగా సింగరేణి ఉద్యోగులు తమకు కేటాయించిన క్వార్టర్స్ ను అధిక సంఖ్యలో అద్దెకీ ఇచ్చిన వ్యవహారం వెలుగు చూస్తుండడంతో సింగరేణి విజిలెన్స్ విభాగం అధికారులు కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. ముఖ్యంగా అద్దెకిచ్చిన ఉద్యోగులకు వంత పాడుతున్న గెలిచిన సంఘాలలోని కొందరు నాయకుల తీరుపై కూడా సింగరేణి విజిలెన్స్ విభాగం ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లు సమాచారం.

### తనిఖీలు కొనసాగుతున్నాయి

సంస్థ నిబంధనలకు విరుద్ధంగా సింగరేణి ఉద్యోగులు తమకు కేటాయించిన క్వార్టర్లను అద్దెకిచ్చిన విషయమై ప్రత్యేక బృందాల తనిఖీ కొనసాగుతున్నది. ప్రైవేటు వారికి అద్దెకిచ్చిన సంస్థ క్వార్టర్లకు విద్యుత్ , నీటి సరఫరా నిలిపివేతకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఇప్పటికే గనుల వద్ద యాజమాన్యం గనుల వద్ద నోటీసు బోర్డు వేసింది. సంస్థ నిబంధనలను ప్రతి ఒక్క ఉద్యోగి పాటించాల్సిందే. మినహాయింపులు ఎవరికి ఉండబోవు.

—భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి, కావూరి మారుతి



# పోలీస్ క్రీడల విజేతలకు సన్మానం

అక్షరదర్బార్, హనుమకొండ: కొద్ది రోజుల క్రితం కరీంనగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల విజేతలకు శనివారం హనుమ కొండ జేఎన్ఎస్ టీబీఏ ఘనంగా సన్మానించింది. జేఎన్ఎస్ టీబీఏ అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో భాగంగా షటిల్ డబుల్స్ విభాగంలో కట్ల శ్రీనివాస్, వేణు విజయం సాధించారు. వీరితోపాటు పురుషుల షటిల్ బ్యాడ్మింటన్ లో వివిధ ఈవెంట్స్ లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన క్రీడాకారులను జేఎన్ఎస్ టీబీఏ ఘనంగా సన్మానించింది. జేఎన్ఎస్ టీబీఏ అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి కామాద్రి పవన్, కోశాధికారి గడ్డం కేశవమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ తమ్మడపల్లి, ఉపాధ్యక్షులు పోరిక విజయ్ కుమార్, కిరణ్, రాజు, వేణు, రఘోత్తంరెడ్డి, శ్రీనివాస్, పూజారి విజయ్, బాలకృష్ణ, కే సుధాకర్, మహేందర్ రెడ్డి, కృష్ణ, ప్రభాకర్ రావు, డాక్టర్ రవికుమార్, సంపత్, జూనియర్ కోచ్ రాజు, డాక్టర్ శ్రీధర్ శశి, అరుణ్, కే మధుకర్, చల్ల రాజు యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కేసముద్రం గిరిజన బాలిక హాస్టల్లో ఎమ్మెల్యే తనిఖీ

అక్షర దర్బార్ మహబూబాబాద్ : కేసముద్రం మండలంలోని గిరిజన బాలిక హాస్టల్లో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు అస్వస్థతకు గురి కాగా, శనివారం గిరిజన బాలిక హాస్టల్ ను మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లో వంటగదులను పరిశీలించారు. విద్యార్థులకు క్వాలిటీ భోజనం అందించాలని వార్డెన్ ను ఆదేశించారు.






# యోగాలో గోల్డ్, కరాటేలో సిల్వర్ మెడల్

- సాధించిన పెద్దకొడపాక వాసి
- హైదరాబాద్ పి టి ఓ హెడ్ క్వార్టర్ లో విధులు నిర్వహిస్తున్న తడక శంకరయ్య
- టీజి పోలీస్ గేమ్స్ లో సత్తా చాటిన శంకరయ్య గౌడ్

అక్షర దర్బార్, పరకాల : హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామానికి చెందిన తడక శంకరయ్య తెలంగాణ పోలీస్ గేమ్ లో సత్తా చాటి యోగాలో మొదటి స్థానం సాధించి గోల్డ్ మెడల్, అదేవిధంగా కరాటే పోటీలలో ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్ సాధించారు. ఆయన హైదరాబాద్ పి టి ఓ హెడ్ క్వార్టర్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తు న్నారు. చిన్నప్పటినుండి కష్టపడి విద్యాబుద్ధులు నేర్చుకొని దాంతోపాటు కొన్ని రోజులు తన కులవృత్తి అయిన గీతావృత్తిలో కూడా పనిచేసి ఉద్యోగం సాధించిన వ్యక్తిగా గ్రామ ప్రజలకు సుపరిచితుడు. హైదరాబాద్ పి టి ఓ హెడ్ క్వార్టర్ నుండి రాష్ట్ర పోలీస్ గేమ్స్ లో పాల్గొని మెడల్స్ పొందారు. ఈయన రాష్ట్రంలో ముఖ్యులకు యోగ గురువుగా కూడా యోగ నేర్పిస్తున్నారు. తడక శంకరయ్యకు యోగాలో మెడల్స్ రావడంతో గ్రామానికి చెందిన పలువురు అభినందనలు తెలిపారు. పోలీస్ అధికారుల సైతం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఫ్లెక్సీలు కళకళ... కోడ్ వెలవెల

## తొర్రూరులో ఫ్లెక్సీలు తొలగించని మున్సిపల్ అధికారులు

అక్షర దర్బార్,తొర్రూరు : ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తొర్రూరు డివిజన్ కేంద్రంలో మున్సిపల్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. పట్టణ నడిబొడ్డు వరంగల్-ఖమ్మం ప్రధాన రహదారికి ఇరువైపులా అధికార పార్టీ కాంగ్రెస్ ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నా చూసి చూడనట్లుగా వదిలేయడంతో ప్రజలు అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సంఘం కొరడా ఝుళిపిస్తేనే అధికారులు అటువైపు లుక్కేస్తారేమో చూడాలి మరి.





మహబూబాబాద్ ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ శనివారం పంపిణీ చేశారు.
— అక్షర ధర్బార్ మహబూబాబాద్





# రేవంత్‌కు బిగ్ షాక్!

- ఎమ్మెల్యేలు దొంతి, నాయిని, మురళీనాయక్ ఝలక్ !
- ఉమ్మడి జిల్లాలో ముగ్గురు ప్రజాప్రతినిధుల తిరుగుబావుటా !
- హైదరాబాద్‌లో మరికొందరితో కలిసి సీక్రెట్ మీటింగ్ !
- ముఖ్యమంత్రి వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తి
- త్వరలో ఢిల్లీ వెళ్తారంటూ జోరుగా ప్రచారం
- కాంగ్రెస్‌లో కాకరేపుతున్న తాజా పరిణామాలు
- ఎమ్మెల్సీ, స్థానిక ఎన్నికల ముంగిట హస్తం పార్టీలో అలజడి

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: సీఎం రేవంత్‌రెడ్డికి ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. ముఖ్యమంత్రికి షాక్ ఇస్తూ 10 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నిన్న రాత్రి హైదరాబాద్‌లోని ఓ ప్రదేశంలో రహస్యంగా సమావేశం అవడం పార్టీలో కలకలం రేపుతోంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబావుటా ఎగురవేసేందుకే భేటీ అయినట్లు ప్రచారం జరుగుతోంది. వీరంతా సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. రేవంత్ వ్యవహార శైలి నచ్చక ఎమ్మెల్యేలు ఏకమైనట్లు సమాచారం. అంతేగాక త్వరలోనే ఈ పది మంది ముఖ్యమంత్రిపై ఫిర్యాదు చేసేందుకు ఢిల్లీ వెళ్లనున్నారనే వార్తతో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కసారి ఉలిక్కిపడింది. అయితే ఎమ్మెల్యేల రహస్య భేటీకి ఉమ్మడి జిల్లా నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలు హాజరవడం హస్తంపార్టీలో అలజడి రేపింది. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఉన్నట్లు సమాచారం. జిల్లాకు చెందిన ఈ ముగ్గురు ఎమ్మెల్యేల ఫొటోలు ఇవాళ ఉదయ నుంచి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండటం గమనార్హం. మరి కొద్ది రోజుల్లోనే స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనుండగా హస్తంపార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఎటు దారితీస్తాయో అన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరందుకుంది.

## ముఖ్యమంత్రిపై ఆగ్రహం..!

రాష్ట్రంలో రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత... రాష్ట్ర పరిస్థితులు అత్యంత దారుణంగా తయారయ్యాయని ఓవైపు ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ఆరు గ్యారంటీలు ప్రకటించిన కాంగ్రెస్.. వాడిని అమలు చేయడంలో విఫలమవుతోందని విమర్శలు ప్రజల నుంచి వస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇలాంటి పరిస్థితుల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు 10 మంది హైదరాబాద్‌లోని ఓ ఫాంహౌస్‌లో నిన్న రాత్రి రహస్యంగా సమావేశమవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఫాంహౌజ్‌లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్ తోపాటు భూపతి రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, లక్ష్మీకాంత్, బీర్ల ఐలయ్య తదితరులు సీక్రెట్‌గా కలుసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే.. మంత్రి పొంగులేటిపై ఎమ్మెల్యేలు అసంతృప్తిగా ఉన్న కారణంగానే ఈ రహస్య సమావేశం జరిగిందని తొలుత ప్రచారం జరిగింది. అయితే ముఖ్యమంత్రిపై అసంతృప్తి కారణంగా 10 మంది ఎమ్మెల్యేలు కలుసుకున్నారని తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యలో స్థానిక సంస్థలు, ఎమ్మెల్సీ ఎన్నికల ముందు ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేస్తే ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళతాయని అధిష్టానం ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది.

# లక్ష డప్పులు.. వేల గొంతులు భారీగా తరలిరావాలి

### ఎమ్మార్పీఎస్ మండల స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముక్కెర ముఖేష్ మాదిగ

అక్షర,శాయంపేట : ఎమ్మార్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ నేతృత్వంలో అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ మండల స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముక్కెర ముఖేష్ మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి భాస్కర్ మాదిగ ఆధ్వర్యంలో లక్ష డప్పులు, వేల గొంతుకల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖేష్ మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ చేయకుండా మాలలకు అనుగుణంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తున్న సందర్భంగా ఈనెల 7న హైదరాబాద్ లో జరగబోయే లక్ష డప్పులు, వేల గొంతులు మాదిగల మహాయుధ భేరిని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుడుం వెంకటేష్ మాదిగ, అరికెల్ల దేవయ్య మాదిగ, మారెపల్లి నందం ,హరికెళ్ల ప్రసాద్, పసుల ప్రవీణ్ కుమార్, దైనంపల్లి పాపయ్య, మారపల్లి మోహన్, రంగు బాబు, తల్లి దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు గజ్జి శంకర్, సుభాష్, మాదిగలు పాల్గొన్నారు.



వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ముఖేష్ మాదిగ



వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

# క్వారీల్లో అసలేం జరుగుతోంది..?

- ఇసుక రీచుల్లో మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ,టీజీఎండీసీ ఎండీ,కలెక్టర్ తనిఖీ.
- మూడు రోజులుగా తనిఖీల్లో నిమగ్నమైన అధికారులు
- తనిఖీల వివరాలను గోప్యంగా ఉంచుతున్న వైనం
- నూతన ఇసుక పాలసీకి శ్రీకారం..?

అక్షర దర్బార్,కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో ఏర్పాటైన ఇసుక క్వారీల్లో అధికారులు మూడు రోజులుగా తనిఖీల పరంపర కొనసాగిస్తున్నారు.మైనింగ్,టీజీఎండీసీ అధికారులు ఇసుక క్వారీల్లో తనిఖీల పేరుతో నిమగ్నమై సమాచారాన్ని సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తున్నట్లుగా సమాచారం.ఈ నేపథ్యంలో గత కొన్ని నెలలుగా నడిచిన ఎక్స్ట్రా బకెట్,లోడింగ్ ఛార్జీల పేరుతో చేసిన అక్రమ వసూళ్ల దందాకు అధికారులు తెరపడించారు.కాగా మూడో రోజైన శనివారం ఏకంగా మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, టీజీఎండీసీ ఎండీ సుశీల్ కుమార్ , జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మలు సైతం తనిఖీలు చేయడంతో క్వారీల్లో అసలేం జరుగుతుందోనన్న కుతూహలం అందరిలో నెలకొంటున్నది. ఆయా క్వారీలను పరిశీలించిన అధికారులు క్వారీల వివరాలు స్టాక్,లోడింగ్ పాయింట్ల వివరాలతో పాటు పలు రకాల వివరాలను అడిగితెలుసుకున్నారు.కాగా క్వారీల్లో జరుగుతున్న అవినీతి,అక్రమ వసూళ్ల బాగోతంపై ఇటీవల అక్షర దర్బార్ పత్రికలో వరుస కథనాలు వెలువడగా అధికారులు గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలోనే అధికారులు తనిఖీలు చేపట్టిన తీరు అక్షర దర్బార్ కథనాలకు ఊతం చేకూర్చినట్లయ్యింది.

## తనిఖీలు గోప్యంగా ఉంచుతున్న వైనం

ఇసుక క్వారీల్లో గత మూడు రోజులుగా తనిఖీలు చేపడుతున్న అధికారులు ఆ తనిఖీలు ఎందుకు చేపడుతున్నారో కనీసం మీడియాకు తెలియనీయకుండా గోప్యంగా ఉంచుతున్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకే తనిఖీలు చేపడుతున్నట్లుగా తెలుస్తుండగా బహిర్గతం చేయకుండా గోప్యంగా ఉంచడంపై ఏం తెలియని సందిగ్ధత నెలకొంటున్నది.అంతే కాకుండా మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటర్,టీజీఎండీసీ స్థాయి అధికారులు వచ్చి తనిఖీలు చేపట్టగా కనీస సమాచారాన్ని మీడియాకు తెలియపర్చకుండా ఎందుకు వ్యవహరిస్తున్నారో అంతుచిక్కని ప్రశ్నగా మిగిలిపోయింది . మొత్తానికైతే అధికారుల తనిఖీల నేపథ్యంలో ఎక్స్ ట్రా బకెట్,లోడింగ్ ఛార్జీల పేరుతో అక్రమ వసూళ్ల దందా బంద్ కాగా కాంట్రాక్టర్ల ఖజానాకు గండిపడిట్లయ్యింది.

## నూతన ఇసుక పాలసీకి శ్రీకారం..?

మూడు రోజులుగా అధికారులు తనిఖీల వివరాలు తెలియనప్పటికినీ ప్రభుత్వం నూతన ఇసుక పాలసీ విధానానికి శ్రీకారం చుట్టనున్నారనే సమాచారం చక్కర్లు కొడుతుంది.గత ఇసుక పాలసీ టెండర్లు ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించడంతో అక్రమాలకు తావిస్తున్నట్లుగా భావిస్తున్న సర్కార్ ఆ విధానాన్ని రద్దు చేయాలనే ఆలోచనల్లో ఉన్నట్లుగా తెలుస్తోంది.క్వారీల్లో సదరు కాంట్రాక్టర్లు ఎక్స్ ట్రా బకెట్లు,లోడింగ్ ఛార్జీలు,జీరో దందా వంటి అక్రమాలకు పాల్పడుతుండగా ప్రభుత్వ ఖజానాకు భారీగా గండిపడుతుంది. వాటిని అదుపు చేయాలంటే ప్రభుత్వమే ఇసుక విక్రయించే విధానాన్ని అమలు చేస్తే ఎలా ఉంటుందోనన్న ఆలోచనలతో అధికారులను తనిఖీలకు పంపిస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం.కేవలం డంపింగ్ కోసమే కాంట్రాక్టర్ల విధానాన్ని ఉపయోగించాలని భావిస్తున్న సర్కారు ఆ దిశగా చర్యలు తీసుకోనున్నట్లుగా ప్రచారం జరుగుతుంది.కాగా రాబోయే రోజుల్లో ఇసుక పాలసీ విధానం తీరుపై కీలక ప్రకటన వెలువడనున్నట్లుగా సమాచారం.

శనివారం
01.02.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

# రేపే బీసీ రాజకీయ యుద్ధభేరి

- హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో భారీ సభ
- కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు
- మద్దతు ప్రకటించిన పలు కుల సంఘాల ప్రతినిధులు

అక్షరదర్బార్, హనుమకొండ : హనుమకొండలోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఈనెల 2న (రేపు) నిర్వహించే బీసీ రాజకీయ యుద్ధబేరి సభకు సర్వం సిద్ధమైంది. బీసీ వరంగల్ జేఏసీ చైర్మన్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నేతృత్వంలో బీసీ నేతలు కొన్ని రోజులుగా సభను విజయవంతం చేసేందుకు విస్తృత ప్రచారం చేపట్టారు. పెద్దఎత్తున కుల సంఘాల ప్రతినిధులు సన్నాహక సమావేశాలు నిర్వహించి మద్దతు ప్రకటించారు. హన్మకొండలో రేపు నిర్వహించేది ఆరంభ సభ మాత్రమేనని, 15 లక్షల మందితో హైదరాబాద్ జింఖానా గ్రౌండ్‌లో విజయభేరి మోగిస్తామని నేతలు పేర్కొంటున్నారు. ఈమేరకు హనుమకొండలోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో శనివారం బీసీ నేతలు మీడియా సమావేశంలో మాట్లాడారు. హనుమకొండలో రేపు నిర్వహించే రాజకీయ యుద్ధబేరి సభ.. విజయ భేరి సభగా మారబోతున్నదని తెలిపారు.



# మూడు ఎంపీటీసీ స్థానాలు కేటాయించాలి

అక్షరదర్బార్, భీమదేవరపల్లి: ముల్కనూర్ గ్రామానికి మూడు ఎంపీటీసీ సీట్లు కేటాయించాలని ఎంపీడీవోకు వివిధ పార్టీల నాయకులు శనివారం వినతి పత్రం అందజేశారు. సుమారు 7500 ఓట్లు, సుమారు 10వేల జనాభా కలిగిన ముల్కనూర్ గ్రామానికి మూడు ఎంపీటీసీ సీట్లను కేటాయించడం ద్వారా మరొకరికి పరిపాలన సేవ అవకాశం లభి స్తుందన్నారు. రవీందర్ గౌడ్ డాక్టర్ తిరుపతి శ్రీనివాస్ తదితరులున్నారు.



ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు



# అడిగిందేంటి ఇచ్చిందేంటి?

- కేంద్ర బడ్జెట్ పై సీఎం రేవంత్ ఆగ్రహం
- మంత్రులు, ఆర్థికశాఖ అధికారులతో సమావేశం

అక్షరదర్బార్, హైదరాబాద్: కేంద్ర బడ్జెట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మేం ఏం అడిగాం... మీరు ఇచ్చింది ఏమిటని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని పేర్కొంటూ, ఈ అంశంపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఆర్థికశాఖ అధికారులు సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారని సమాచారం. రాష్ట్రంలో అనుసరించాల్సిన ఆర్థికపరమైన విధానాలు, పథకాల ప్రాధాన్యతపై వారు చర్చించారు. దేశ జీడీపీలో ఎక్కువ భాగం తెలంగాణదే అయినప్పటికీ, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన నిధుల వాటా తప్పనిసరిగా రావాలని ఆయన అన్నారు. పక్క రాష్ట్రానికి, ఇతర రాష్ట్రాలకు నిధులు ఎందుకు ఇచ్చారనే ఆలోచన తెలంగాణ ప్రజల్లో కలగకుండా ఉండాలంటే, ఇక్కడి బీజేపీ నాయకులు నిధులు తీసుకురావాలని ఆయన అన్నారు.

## గుండు సున్నా.. మహేష్ కుమార్ గౌడ్

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మరోసారి అన్యాయం జరిగిందన్నారు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముందుగా తెలుగు ఇంటి కోడలైన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్రంలో వరుసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు కోడలైనా కూడా నిర్మలమ్మ తెలంగాణపై ప్రేమ చూపలేదని.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణకు కేంద్రం గాడిద గుడ్డు బడ్జెట్ ఇచ్చిందని మండిపడ్డారు మహేశ్ కుమార్ గౌడ్. ఇది బీహార్ ఎన్నికల బడ్జెట్‌లా ఉందన్నారు. ఎన్నికల కోసమే బీహార్‌కు నజరానాలు ఇచ్చారన్నారు. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. రాజకీయంగా తెలంగాణను దెబ్బతీయాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. 50.65 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్రం.. తెలంగాణకు ఒక్కపైసా ప్రత్యేక కేటాయింపు జరపలేదన్నారు. త్వరలో బీహార్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో అక్కడ రాజకీయ లబ్ది కోసమే బీజేపీ కేంద్ర బడ్జెట్‌ను ఉపయోగించుకుంటోందని ఆయన ఆరోపించారు.

# పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

- జిల్లాలో 317 జీపీలు, 11 మండలాలు, 2754 వార్డులు..
- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ఎన్నికల నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద

అక్షరదర్బార్, వరంగల్: పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో భాగంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు ఎంపిఓలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రస్తుతం 317 గ్రామ పంచాయతీలు 11 మండలాలు, 2754 వార్డులు, 2754 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయన్నారు. ఇట్టి 317 గ్రామ పంచాయతీలకు జరగబోవు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో మొత్తం పురుషులు 1,88,047, స్త్రీలు 1,95,067, ఇతరులు 10 మంది ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా సెన్సిటీవ్, హైపర్ సెన్సిటీవ్ పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో సప్లమెంటరీ ఓటర్ లిస్టు ప్రకారంగా ఫైనల్ ఓటర్ లిస్ట్ అనుసరించి మ్యాపింగ్ చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీలతో సమీక్ష

నల్గొండ–ఖమ్మం–వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో పొలిటికల్ పార్టీలతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న వెలువడనున్నందున ఎన్నికల నిర్వహణకు పార్టీల నాయకులు సహకరించాలి కోరారు. నామినేషన్ల స్వీకరణ ఫిబ్రవరి 3 నుండి 10 వరకు ఉంటుందన్నారు. ఫిబ్రవరి 11న స్క్రూటీని, 13న ఉపసంహరణ ఉంటుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 నుండి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగుందన్నారు. కౌంటింగ్ మార్చి 3న నల్గొండలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ అంతా మార్చి 8 వరకు పూర్తి అవుతుందన్నారు. జిల్లాలోని మండలాల వారీగా మొత్తం పోలింగ్ స్టేషన్లు 13 ఉన్నాయన్నారు. మొత్తం ఓట్లు 2304కి గాను పురుషులు 1443, స్త్రీలు 861, ఇతరులు 10 మంది ఉన్నట్లు తెలిపారు.

# ఇది ప్రజా బడ్జెట్

## బడ్జెట్-2025పై ప్రధాని మోడీ స్పందన



అక్షర దర్బార్, న్యూఢిల్లీ : 'వికసిత్ భారత్' సాధించే లక్ష్యంలో భాగంగా యువతకు అనేక రంగాల్లో అవకాశాలు రాబోతున్నాయి. ఈ బడ్జెట్ ద్వారా ప్రజలు పొదుపును పెంచుకుంటారు. పెట్టుబడులు, వినియోగంతో పాటు వృద్ధిని సాధిస్తారు. గతంలో బడ్జెట్ అంటే ప్రభుత్వ ఖజానాను నింపడానికి ప్రయత్నించేవారు. కానీ ఈ బడ్జెట్ ద్వారా ప్రజల జేబుల్లోకి మరింత డబ్బు రాబోతుంది. దేశ అభివృద్ధి ప్రయాణంలో పౌరులను కూడా భాగస్వామ్యం చేసే బడ్జెట్ ఇది. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం చేపట్టిన చర్యలు వారి గౌరవాన్ని పెంచేలా ఉండబోతున్నాయి. దేశ తయారీ రంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాము. ఇది భారత ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందడానికి ఊతం ఇస్తుంది. ఆదాయపు పన్ను మినహాయింపు వల్ల మధ్య తరగతి, వేతన జీవులు లబ్ది పొందనున్నారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మకపైన మార్పులు తీసుకొని రావడానికిచ, గ్రామీణ ప్రాంత ఆర్థిక వ్యవస్థకు ఈ బడ్జెట్ ఊతమిస్తుంది. న్యూక్లియర్ ఎనర్జీ రంగంలో ప్రైవేటు సంస్థలను ప్రోత్సహించడం చారిత్రాత్మకమైన అంశం. పౌర అణుశక్తి దేశ అభివృద్ధిలో పెద్ద పాత్ర పోషించనుంది.